
తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 96
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 19-10-2023

విలేకర్లు కావలెను
జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## గాజా ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి



**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 18 :**

గాజాలోని హాస్పిటల్‌పై జరిగిన దాడిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయేల్,హమాస్‌కి జరుగుతున్న ఈ యుద్ధం కారణంగా సాధారణ పౌరులు నలిగిపోవడం బాధారమని ట్వీట్ చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. "గాజాలోని అల్ అహ్లీ హాస్పిటల్‌పై జరిగిన దాడి ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసింది. బాధితుల కుటుంబ సభ్యులకు ప్రగాఢన సానుభూతి తెలుపుతున్నాను. గాయపడ్డవాళ్లు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఇజ్రాయేల్, హమాస్‌కి జరుగుతున్న యుద్ధంలో సామాన్య పౌరులు నలిగిపోతున్నారు. చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇది కచ్చితంగా తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. ఈ దాడులకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలకూడదు".

## ఇజ్రాయిల్ లో దారుణం



**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 18 :**

ఇజ్రాయెల్ ప్రతీకార దాడులతో పాలస్తీనా గజగజ వణికిపోతోంది. గాజా నగరం బాంబుల మోతతో దద్దరిల్లుతోంది. ఇజ్రాయెల్ జరుపుతున్న ముప్పేట దాడిలో గాజా స్ట్రిప్ వణికిపోతోంది. మంగళవారం సెంట్రల్ గాజాలోని అల్ అహ్లీ సిటీ ఆస్పత్రిపై ఇజ్రాయెల్ మిగతా 2 లో

## మలిపెద్ది చేరికతో కాంగ్రెస్ లో జోష్





మలిపెద్ది సుధీర్ రెడ్డి కి కాంగ్రెస్ కండువాకప్పిపార్టీలోకిఆహ్వానించిన టిపిసిసిఅధ్యక్షుడురేవంత్ రెడ్డి
మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జెడ్పి చైర్మన్ శరత్ చంద్రారెడ్డి
కాంగ్రెస్ పార్టీలో చేరడం వెయ్యేనుగుల బలాన్ని ఇస్తుంది
కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్




# బీఆర్ఎస్ చేతిలో బీజేపీ

తెలంగాణలో బీఆర్ఎస్ గెలవాలని బీజేపీ కోరుకుంటుందని రాహుల్ గాంధీ అన్నారు. బీఆర్ఎస్ బీజేపీ బీ టీమ్ అని మరోసారి విమర్శించారు. ములుగు కాంగ్రెస్ విజయభేరి సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడారు.. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో వస్తే రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సామాజిక న్యాయం దొరకడంలేదని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ ఆరోపించారు. ములుగులో కాంగ్రెస్ విజయభేరీ బస్సు యాత్ర ప్రారంభించిన ప్రియాంక, రాహుల్... అనంతరం నిర్వహించిన బహిరంగ సభ పాల్గొన్నారు. ఉద్యోగాల కోసం యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రియాంక గాంధీ ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజల ఆశలను వమ్ము చేసిందన్నారు. మీ ఆశలు నెరవేరాలంటే కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు విలువ ఇచ్చిందన్నారు. రాజకీయ మూల్యం చెల్లించి మరీ తెలంగాణను సోనియా గాంధీ ఇచ్చారన్నారు. రైతులకు మద్దతు ధర కంటే ఎక్కువ చెల్లిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ప్రతి ఏకరాకు రైతుకు రూ.15 వేలు ఇస్తామన్నారు. భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్నారు. 'ములుగు జిల్లా పుణ్యభూమి, ఇక్కడ తెలంగాణ రాష్ట్రం కోసం చాలా మంది పోరాటం చేశారు.

## చంద్రబాబు కేసులు మళ్లీ వాయిదాలు



**జయభేరి, విజయవాడ, అక్టోబరు 18 :**

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుకు సంబంధించి హైకోర్టులో విచారణ వాయిదా పడింది. అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. ఈ కేసులో ఇవాళ్టి వరకు ఆయనను అరెస్టు చేయవద్దని ఇటీవల హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. తాజాగా విచారణను నవంబర్ 7కు హైకోర్టు వాయిదా వేసింది. అప్పటి వరకూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులు కొనసాగుతాయని హైకోర్టు తెలిపింది. ముందస్తు బెయిల్ పొడిగించినట్లయింది. విచారణ సమయంలో.. సుప్రీంకోర్టులో 17ఏ సెక్షన్ వర్తింపుపై తీర్పు రానుందని.. అందులో తమకు అనుకూలంగా తీర్పు వస్తే..ఈ కేసుకు కూడా వర్తిస్తుందని చంద్రబాబు తరపు లాయర్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్ విచారణపై గతంలో హైకోర్టు స్టే విధించింది. ఏసీబీ కోర్టులో విచారణపై స్టేను నవంబర్ 7 వరకు మిగతా 2 లో

## నా మీద పోటీ చేయండి



**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 18 :**

దమ్ముంటే నా మీద నువ్వు పోటీ చెయ్యి ఓవైసీ ? అంటూ గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ సవాల్ విసిరారు. గోషామహల్ లో అభ్యర్థులను నిలబెట్టాలని ఎంఐఎం నేతలకు రేవంత్ రెడ్డి అడుగుతున్నాడని కీలక వ్యాఖ్యలు చేశారు. గోషామహల్ లోనే దారుసలెం, ఎంఐఎం ఆఫీస్‌లు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోషామహల్ లో అభ్యర్థులను ఎందుకు నిలబెట్టరు అని రేవంత్ రెడ్డి అడుగుతున్నడని తెలిపారు. రేవంత్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పే ధైర్యం ఓవైసీలకు లేదని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వ కాళ్ళు పట్టుకొని, ఇల్లీగల్ దందాలు చేసే చరిత్ర ఓవైసీ లది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థులను నిలబెట్టి బ్లాక్ మెయిల్ దందాలు మొదలు పెట్టింద్రని అన్నారు. ఓవైసీ కుటుంబమే అభివృద్ధి చెందుతోంది తప్ప ముస్లిం వర్గాలు కాదని కీలక వ్యాఖ్యలు చేశారు. ముస్లింలను ఓట్లు అడగను, వాళ్ళు నాకు ఓట్లేయరు, వాళ్ళ ఓట్లు నాకు అవసరం లేదని అన్నారుగోషామహల్ లో ఓవైసీ అభ్యర్థులతో బిజినెస్ చేస్తాడని అన్నారు. ఇక్కడ ఎవరికి టికెట్ ఇవ్వాలి, ఎవరు నిలబడాలో ఎంఐఎం పార్టీ ఆఫీస్ నుంచే డిసైడ్ అవుతదని తెలిపారు. 2014 ఎన్నికల్లో ముకేష్ గౌడ్ కు మద్దతు ఇచ్చేందుకు ఓవైసీ డబ్బులు తీసుకున్నాడని అన్నారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని దారుసలేం నుంచే డిసైడ్ చేసిండని అన్నారు. 2023 ఈ ఎన్నికల్లో కూడా దారుసలెం నుంచే అభ్యర్థి ఎంపిక ఉంటుందన్నారు. దారుసలేం కు ఇంకా డబ్బుల సంచులు వెళ్తే అభ్యర్థి ఎంపిక అయిపోతోందన్నారు. ఒక పెద్ద బిజినెస్ మాన్ అసదుద్దీన్ ఓవైసీ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఎంత డబ్బు సంపాదించుకుంటావ్ ఓవైసీ...? నా నియోజకవర్గంలో మీ అభ్యర్థిని పెట్టడానికి నీకు దమ్ము లేదా...? అంటూ ప్రశ్నించారు. దమ్ముంటే నువ్వు పోటీ చెయ్యి ఓవైసీ నా మీద ? అంటూ సవాల్ విసిరారు.

## మళ్లీ తెలంగాణ కాంగ్రెసోళ్ల చేతుల్లో పడితే పరిశ్రమలన్నీ బంద్




**జయభేరి, మేడ్చల్ :**

పరిపాలనా సంస్కరణల్లో భాగంగా మేడ్చల్ జిల్లా ఏర్పాటు చేశామని సీఎం కేసీఆర్ అన్నారు. మేడ్చల్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకుంటే మేడ్చల్ జిల్లా ఏర్పడేదే కాదన్నారు. ఇరవై ఏండ్ల క్రితం తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిననాడు అందరూ నవ్వులాటగా తీసుకున్నారని, ఆనాడు నామీద ఎన్నోరకాల నిందలు వేసి, అవమానాలు చేసి, ఎన్నిరకాల అవహేళనలు చేసింద్రో అందరికీ తెలుసన్నారు. ఆనాడు కరెంటు లేదు..మంచినీళ్లు లేవు..సాగునీళ్లు లేవు.. పాలమూరు లాంటి జిల్లాలు సగానికి సగం ఖాళీ అయి ముంబయి లాంటి ప్రాంతాలకు ప్రజల వలసలు పోయే హృదయవిదారకమైన దృశ్యాలుండేవన్నారు. నాడు భూదాన్ పోచంపల్లిలో ఒకటే రోజు ఏడుగురు చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకుంటే నేను దు:ఖపడి, ఆనాటి ముఖ్యమంత్రిని జోలెపట్టి అడిగినా ఒక్క రూపాయి కూడా సహాయం చెయ్యలేదన్నారు. దుర్మార్గమైన పరిపాలనలో తెలంగాణ ప్రజలు రెండో తరగతి స్థాయి ప్రజలుగా చూసేవారని, చాలా మిగతా 2 లో

## ఈటెల ఆవేవన మాములుగా లేదు



**జయభేరి, కరీంనగర్, అక్టోబరు 18 :**

సాఫీగా సక్సెస్ ఫుల్ గా.. అంతకుమించిన ప్రోగ్రెసివ్ గా సాగిపోతున్న జీవితంలో..అనూహ్యమైన కుదుపులు వస్తే.. ఆ భావోద్వేగం వర్ణనాతీతం. అదిగో ఇప్పుడు ఆ ఎమ్మెల్యే ఆ పరిస్థితే ఎదుర్కొంటున్నారా..? కేంద్రమంత్రి సభ సాక్షిగా.. గతంలో తాను మంత్రిగా ఏంచేశానో చెప్పుకుంటూ.. ఒకిన్ని కార్యక్రమాలు మిస్సైపోయానన్న బాధను కనబర్చారా..? లేక, అప్పట్లో సర్కారు సహకరించలేదన్న ఆ కసి ఇంకా రగులుతూనే ఉందా..? మొత్తంగా సదరు నేత మాటల్లో ఎప్పుడూ అలాంటి మిక్స్ డ్ ఎమోషన్స్ క్యారీ అవుతూనే ఉంటాయి.మరి ఎన్నికల వేళ మరోసారి అలా బరస్టైన ఆ నేతెవరో మీరే చూడండి. తాను ఆర్థికమంత్రిగా ఉండగా ఏం చేశాను... తాను ఆరోగ్యమంత్రిగా ఉండగా ఏంచేశాను... తాను ఏవిషయంపై వద్దని వారిస్తే ముఖ్యమంత్రికి నాడు కోపం వచ్చింది... తన తర్వాత ముఖ్యమంత్రి అభ్యర్థికి అర్హులెవరనే చర్చ వస్తే తన పేరు రావడమే సీఎం గుస్సాకు కారణమా...? ఇదిగో ఇలాంటి అన్ని విషయాలూ మిగతా 2 లో

## ప్రవల్లిక ఆత్మహత్య.. 13 మంది నేతలపై కేసులు



**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 18**

ప్రవళిక ఆత్మహత్య ఘటనలో పలువురు రాజకీయ నాయకులు, విద్యార్థి నేతలపై చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇటీవల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రవళిక అశోక్ నగర్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని తన హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ప్రవళిక ఆత్మహత్య చేసుకుందన్న విషయం తెలుసుకున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. అయితే విద్యార్థులకు మద్దతుగా అక్కడికి చేరుకున్న రాజకీయ నేతలు, విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ప్రవళిక చనిపోవడానికి కారణం గ్రూప్ టు పోస్ట్‌పోన్డ్ కారణమంటూ రాజకీయ నాయకులు ఆందోళన మిగతా 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## పరిశ్రమలన్నీ బంద్

అవహేళనకు గురవుతూ, అవమానాలకు గురైన సంగతి తెలిసిందే అన్నారు. '1956లో ఆనాటి కాంగ్రెస్ నాయకులే కేంద్రానికి లొంగిపోయి, చిన్న పొరపాటు చేస్తే 58 ఏండ్లు మనం గోసపడ్డాం. మంచినీళ్లు కూడా లేనటువంటి భయంకరమైన బాధలు పడ్డాం. నాడు కరెంటు కోతలతోని చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సంగతి మనందరికీ తెలిసిందే. నేడు తలసరి ఆదాయంలో, తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్. మిషన్ భగీరథను విజయవంతం చేసుకుని తాగునీటిలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ గా ఉంది. కుల,మతాలు లేకుండా తెలంగాణ బిడ్డలందరూ మనవాళ్లేనని పేదలందరినీ ఆదుకుంటూ ముందుకు పోతున్నాం. దాదాపు 40, 50 లక్షల విలువ ఉండే ప్లాట్లను ఒక్క రూపాయి కూడా లేకుండా పేదలకు 26 వేల ఇండ్లను ఉచితంగా ఇచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్రానికే దక్కింది. హైదరాబాద్ లోని పేదలకు మరో లక్ష ఇండ్లను కట్టిస్తామని మేనిఫెస్టోలో స్పష్టం చేశాం. పదేండ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతిని సాధించింది. ఈ అభివృద్ధి పరంపర ఇట్లాగే కొనసాగాలి. ఉన్న తెలంగాణను ఊడగొట్టి, 50 ఏండ్లు మనల్ని రాచిరంపాన పెట్టిందెవరో.. మనం తిరుగుబాటు చేసిన్నాడు మన తెలంగాణ బిడ్డల్ని కాల్చి చంపిందెవరో మీరందరూ ఒక్కసారి ఆలోచన చెయ్యాలె'. మళ్లీ రాష్ట్రం కాంగ్రెసోళ్ల చేతుల్లో పడితే.. కరెంట్ బాధలతో పరిశ్రమలన్నీ బంద్ అవుతాయని సీఎం కేసీఆర్ అన్నారు. ఆనాడు కరెంటు ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోయి రైతులు ఏడుస్తుంటే ఏ ఒక్కరూ మనల్ని పట్టించుకోలేదన్నారు. ఇవాళ కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు ఎత్తిపోతల, ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టులు కట్టుకొని సాగునీళ్లు తెచ్చుకుంటున్నామన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోనే దాదాపు రూ.350 కోట్లతో మంచినీళ్ల బాధ లేకుండా ఏర్పాట్లు చేసుకున్నామన్నారు. మేడ్చల్, ఎల్.బి.నగర్, ఉప్పల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలు మినీ భారతదేశాలు అన్నారు. మన రాష్ట్రంతో పాటు అన్ని రాష్ట్రాల ప్రజలూ వస్తుంటారన్నారు. రైతుబీమా తరహాలో రాష్ట్రంలోని 93 లక్షల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 'కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా' పేరుతో ప్రతి కుటుంబానికి సాయమందిస్తామన్నారు. కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి, కష్టపడి పైకొచ్చిన వ్యక్తి మల్లారెడ్డికి ఘన విజయం చేకూర్చాలని కోరారు.

## ఈటెల ఆవేవన..

జమ్మికుంట సభలో చర్చించారు మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్... కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరైన ఈ సభకు భారీగా జన సమీకరణ చేయగా.. ముఖ్య అతిథి కంటే ఈటలే ఎక్కువ మాట్లాడారు. ఆ మాట్లాడినదాంట్లో ఎన్నికల్లో తమనెందుకు గెలిపించాలి.. బీజేపీని గెలిపిస్తే ఏంచేస్తామనే అంశాల కంటే.. గతంలో తాను మంత్రిగా చేసినప్పటి సిచ్యువేషన్స్.. తాననుభవించిన పెయిన్ ను ప్రజల ముందుంచి మరోసారి సానుభూతి గెయిన్ చేసే యత్నం చేశారన్న వాదన సభలో వినిపించింది ... అయితే, ఈటల ప్రసంగం ఆసాంతం విన్న ప్రజలు.. ఆ తర్వాత ముఖ్య అతిథి రాజ్ నాథ్ ప్రసంగం సమయంలో ప్రాగంణంలో దాదాపు ఎవ్వరూ లేకుండా ఖాళీ అవ్వడమూ చర్చనీయాంశంగా మారింది. ఈటల మాటల్లో తాను మంత్రిగా ఉన్నప్పుడు ఏంచేశానో చెప్పుకుంటున్న తరుణంలో... తాను ఆ స్థానాన్ని కోల్పోవడంపై ఒకింత అంతర్మథనం కనిపించింది. అదే సమయంలో.. ప్రోగ్రెసివ్ గా సాగుతున్న సక్సెస్ ఫుల్ జర్నీకి అర్ధాంతరంగా బ్రేక్ వేసిన వారిని కచ్చితంగా నేలకు దించాల్సిందేనన్న కసి కనిపించింది ... మొత్తంగా ఎప్పుడూ విభిన్నంగా.. కాస్తా లోతుగా.. మర్మగర్భంగా మాట్లాడే ఈటల జమ్మికుంట సభలో ఆ విధంగా బరస్ట్ అవ్వడం హాట్ టాపిక్ గా మారింది..అయితే, హుజూరాబాద్ లో అధికారపార్టీ ఎంత చేసినా... చాలాకాలంగా ఈటల నియోజకవర్గానికి కాస్త దూరమయ్యారన్న చర్చలు జరిగినా... నేటికీ అదే క్రేజ్ మాత్రం ఈటెల విషయంలో కనిపించడం.. ఆ గౌరవాన్ని అలాగే కాపాడుకోవడం ఓ విజయవంతమైన నాయకుడి గొప్ప లక్షణమనే అభిప్రాయం వ్యక్తమైంది... అయితే, ఇంకా తన పాత జ్ఞాపకాల్ని మర్చిపోలేకపోతున్న ఆ భావోద్వేగాలు .. ఇంకా ఈటలలో ఆ పాత వాసనలుండటం పట్ల మాత్రం జనంలో చర్చకైతే తెర లేపుతోంది.

## 13 మంది నేతలపై కేసులు

చేసిన మొత్తం 13 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వారిపై ఐపిసి సెక్షన్స్ 143, 148, 341, 332 R/W 149 కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, అనిల్ కుమార్ యాదవ్, ఫిరోజ్ ఖాన్, కార్పొరేటర్ విజయ రెడ్డి, ఓయూ నేత సురేష్ యాదవ్, భాను ప్రకాష్, నీలిమ, జీవన్ లపై కేసులు నమోదు చేసిన్లు తెలిపారు. పోలీసులపై రాళ్లు రువ్వారని అభియోగాలపైన కేసులు నమోదైనట్లు తెలిపారు.ప్రవళిక ఆత్మహత్య కేసులో నిందితుడు శివరాం రాథోడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజి పల్లి గ్రామానికి చెందిన ప్రవల్లిక ఈ నెల 13వ తేదీ రాత్రి హైదరాబాద్‌లోని ఓ హాస్టల్‌లో ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రియుడి మోసం వల్లే మర్రి ప్రవల్లిక ఆత్మహత్యకు పాల్పడిందని హైదరాబాద్ చిక్కడపల్లి పోలీసులు నిర్ధారించి కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన శివరాం తనను మోసం చేశాడని ప్రవళిక తన సోదరుడు ప్రణయ్‌కు వాట్సాప్ సందేశాల ద్వారా తెలిపింది. ఈ మేరకు ప్రణయ్ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు.

## చంద్రబాబు కేసులు.. మళ్లీ వాయిదాలు

హైకోర్టు పొడిగించింది.ఫైబర్ నెట్ కేసులో ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసిన సంగతి తెలిసిందే. పీటీ వారెంట్‌పై నేడు చంద్రబాబును ఏసీబీ కోర్టులో ప్రవేశ పెట్టాల్సి ఉంది. అయితే.. మంగళవారం నాడు ఈ కేసులో దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణను శుక్రవారం నాటికి వాయిదా వేసింది. అంతేకాదు.. విచారణ జరిగేదాకా బాబును అరెస్ట్ అరెస్ట్ చేయొద్దని సీఐడీ తరపు న్యాయవాది రోహత్గీకి కోర్టు సూచించింది. ఇప్పుడు అదే అంశాన్ని మెమో ద్వారా ఏసీబీ కోర్టుకు సీఐడీ తెలిపింది. చంద్రబాబు హెల్త్ బులిటెన్ పిటిషన్‌పై కూడా ఏసీబీ కోర్టులో విచారణ జరగనున్నది. బాబు ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు, టీడీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చంద్రబాబు తరపు న్యాయవాదులు హెల్త్ బులెటెన్ విషయంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కౌంటర్ వేయాలని సీఐడీని ఇప్పటికే కోర్టు ఆదేశించింది. నిన్న సాయంత్రం సీఐడీ తరపు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేశారు. సాయంత్రం ఐదు గంటలకు గవర్నర్‌ను కలిసిన టీడీపీ నేతలు.. తెలుగుదేశం పార్టీ చంద్రబాబు అక్రమ అరెస్ట్, నాయకుల గృహనిర్బంధం అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు. చంద్రబాబు అరెస్ట్ అనంతరం రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలను కూడా గవర్నర్‌కు టీడీపీ నేతలు వివరించనున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ విషయంలో తొలిసారిగా గవర్నర్‌ను టీడీపీ నేతలు కలుస్తున్నారు. టీడీపీ ఏపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో యనమల రామకృష్ణుడు, వర్లరామయ్య , గద్దె రామ్మోహన్, బోండా ఉమా.. గవర్నర్‌ను కలువనున్నారు.



## 19వ డీవిజన్ పార్టీ ఆఫీస్ ఓపెనింగ్

✍ జయభేరి, మేడిపల్లి :

బోదుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 19వ డివిజన్ లో బొమ్మకు విశ్వనాథ్ ఆధ్వర్యంలో డివిజన్ పార్టీ ఆఫీస్ ఓపెన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మున్సిపల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, కార్పొరేటర్లు చీరాల నరసింహ, పార్టీ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కొత్త చక్రపాణి గౌడ్, జరిగే రమేష్, పార్టీ జనరల్ సెక్రటరీ మీసాల కృష్ణ, కాటపల్లి రామచంద్ర రెడ్డి, హాలీం 19వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, అలిమ్, మహిళలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ చేతిలో బీజేపీ

## కాంగ్రెస్ అధికారంలో వస్తే రూ.2 లక్షల రైతు రుణమాఫీ.. - ప్రియాంక గాంధీ , రాహుల్ గాంధీ

✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలో బీఆర్ఎస్ గెలవాలని బీజేపీ కోరుకుంటుందని రాహుల్ గాంధీ అన్నారు. బీఆర్ఎస్ బీజేపీ బీటీమ్ అని మరోసారి విమర్శించారు. ములుగు కాంగ్రెస్ విజయభేరి సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ రూ.లక్ష కోట్లు దోచుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. రూ.లక్ష రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారన్నారు. దళితులకు 3 ఎకరాల భూమి ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని రాహుల్ గాంధీ తెలిపారు. రాజస్థాన్ లో రూ.25 లక్షల వరకు వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. దేశంలో ఉచిత వైద్య సేవలు అందిస్తుంది కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో మాత్రమే అన్నారు. ఛత్తీస్ ఘడ్ లో రైతులకు మద్దతు ధర కంటే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నామన్నారు. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన మొదటి రోజే హామీలు అమలు చేశామన్నారు. కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ జర్నీ అమలు చేస్తున్నామన్నారు. ప్రతీ నెల మహిళల ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయన్నారు. 'పోడు భూములపై ఆదివాసీలకు హక్కుల కల్పిస్తాం.



కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఆదివాసీల బిల్లు ఆమోదించాం. కాంగ్రెస్ ఇస్తున్న హామీలను నిలబెట్టుకుంటుంది. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తాం. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం. భూమి లేని రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తాం. కరెంట్ బిల్లుల్లో 200 యూనిట్లు ఉచితంగా ఇస్తాం. తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.4 వేల పింఛన్ ఇస్తాం. యువతీ యువకులకు 5 లక్షల ఆర్థిక సాయం చేస్తాం. సమ్మక్క సారలమ్మ ఉత్సవాన్ని జాతీయ ఉత్సవంగా నిర్వహిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సమ్మక్క సారలమ్మ జాతరను కుంభమేళ తరహాలో జాతీయ ఉత్సవంగా చేస్తాం' రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ గెలవాలని బీజేపీ కోరుకుంటుందని రాహుల్ గాంధీ అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసే ఉన్నాయన్నారు. తనపై 24 నాలుగు కేసులు పెట్టారని, తన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. కానీ ఇంత అవినీతికి పాల్పడిన కేసీఆర్ పై ఒక్క కేసు పెట్టలేదన్నారు.

కేసీఆర్ పై సీబీఐ, ఈడీ కేసులు ఉండవన్నారు. కేసీఆర్ నరేంద్ర మోదీ చేతుల్లో ఉన్నారని, బీజేపీకి రాజకీయంగా మద్దతు కావాల్సి వస్తే కేసీఆర్ ను వాడతారన్నారు. కాంగ్రెస్ బీజేపీ ఆలోచన విధానంపై కొట్లాడుతుందన్నారు. రానున్న 5 రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీని ఓడిస్తుందని రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో వస్తే రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సామాజిక న్యాయం దొరకడంలేదని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ ఆరోపించారు. ములుగులో కాంగ్రెస్ విజయభేరీ బస్సు యాత్ర ప్రారంభించిన ప్రియాంక, రాహుల్... అనంతరం నిర్వహించిన బహిరంగ సభ పాల్గొన్నారు. ఉద్యోగాల కోసం యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రియాంక గాంధీ ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజల ఆశలను వమ్ము చేసిందన్నారు. మీ ఆశలు నెరవేరాలంటే కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు విలువ ఇచ్చిందన్నారు. రాజకీయ మూల్యం చెల్లించి మరీ తెలంగాణను సోనియా గాంధీ ఇచ్చారన్నారు.

రైతులకు మద్దతు ధర కంటే ఎక్కువ చెల్లిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ప్రతి ఏకరాకు రైతుకు రూ.15 వేలు ఇస్తామన్నారు. భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్నారు. 'ములుగు జిల్లా పుణ్యభూమి, ఇక్కడ తెలంగాణ రాష్ట్రం కోసం చాలా మంది పోరాటం చేశారు. తెలంగాణ ప్రగతి కోసం ప్రజలు కలలు కన్నారు. సామాజిక న్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీని నమ్మారు. కానీ మీ నమ్మకాన్ని బీఆర్ఎస్ వమ్ము చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆంక్షలు నెరవేస్తుంది. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చింది. రాజకీయ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేందుకు సోనియా నిర్ణయం తీసుకున్నారు. ఎస్సీ, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. అంబేద్కర్ భరోసా కింద ఎస్టీ, ఎస్సీలకు రూ.12 లక్షలు ఇస్తాం. ఇందిరమ్మ పథకం కింద స్థలంతో పాటు రూ. 6 లక్షలు ఇస్తాం. ఆదివాసీ గ్రామపంచాయతీలకు ఏటా రూ.25 లక్షలు కేటాయిస్తాం. బీఆర్ఎస్, బీజేపీ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ప్రియాంక గాంధీ ఆరోపించారు. తెలంగాణ ప్రజల దీర్ఘకాలిక లక్ష్యాలు నెరవేరాలని సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఎప్పుడూ ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాల గురించే ఆలోచించేవారన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసమే తెలంగాణకు ఎన్నో జాతీయ సంస్థలు ఇచ్చారన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఒక రోడ్ మ్యాప్ రూపొందించిందన్నారు. మీ ఆశలు, ఆశయాలు నెరవేరాలంటే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రియాంక గాంధీ అన్నారు. అంతకు ముందు రామప్ప దేవాలయాన్ని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీకి, ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే దర్శించుకున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామప్ప ఆలయం నుంచి కాంగ్రెస్ బస్సు యాత్రను ప్రారంభించారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఇజ్రాయిల్ లో దారుణం

జరిపిన భారీ వైమానిక దాడిలో 500 మంది పాలస్తీనియన్లు మరణించారు. పలువురు గాయపడ్డారు. పాలస్తీనా అథారిటీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలను చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్సులు, ఇతర వాహనాల్లో మరో ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరుగుతుందనే అంచనాలు ఉన్నాయి. గాజా నగరం శవాలదిబ్బగా మారిపోతోంది. నగరంలోని మార్చురీలు నిండిపోయాయి. హమాస్‌ను తుదముట్టించే వరకు దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ ప్రకటించింది. తాజాగా ఆస్పత్రిలో పేలిన ఘటనలో 500 మందికిపై మృత్యువాత పడ్డారు. అయితే ఈ ఘటనతో తమకు ఎలాంటి సబంధం లేదని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) కీలక ప్రకటన చేసింది. ఆసుపత్రి పేలుడుకు ఇస్లామిక్ జిహాద్ కారణమని ఐడీఎఫ్ చెబుతోంది. ఈ పేలుడులో ఇజ్రాయెల్ సైన్యానికి ఎలాంటి ప్రమేయం లేదని ప్రకటించింది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా గాజాలోని ఓ ఆసుపత్రిపై ఉగ్రవాదులు రాకెట్లు ప్రయోగించారని ఎక్స్ వేదికగా తెలిపారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (IDF) ప్రతినిధి గాజాలోని ఒక ఆసుపత్రిపై దాడిపై R.A.D.M. IDF ఆపరేషనల్ సిస్టమ్స్ విశ్లేషణ గాజాలోకి ఉగ్రవాదులు రాకెట్లను కారణం అని డేనియల్ హగారి తెలిపారు. అతను అక్కడ అల్‌అహ్లీ హాస్పిటల్ మీదుగా వెళుతున్నారు. దాడి జరిగిన సమయంలో సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. ఈ దాడి ఘటనను ప్రపంచం మొత్తం తెలుసుకోవాలని సూచించారు నెతన్యాహు. గాజాలోని అనాగరిక ఉగ్రవాదులు గాజాలోని ఆసుపత్రిపై దాడి చేశారు. మా పిల్లలను కిరాతకంగా చంపిన వారే.. వారి పిల్లలను కూడా చంపేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## మలిపెద్ది చేరికతో కాంగ్రెస్ లో జోష్

✍ జయభేరి, మేడిపల్లి :

టి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బుదవారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి నివాసం ప్రతాప సింగారంలోని ఇంటికి వచ్చి పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మలిపెద్ది సుధీర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు. అనంతరం వేలాదిమంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానుల సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్వయంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కార్పొరేటర్లు మాజీ సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సుధీర్ అన్న సేవలు మేడ్చల్, ఉప్పల్, ఎల్ బి నగర్, కుత్బుల్లాపూర్ లో ఉపయోగించుకుంటామని అన్నారు. సుధీర్ అన్నకు రాష్ట్రస్థాయిలో సముచిత ప్రాధాన్యం కల్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా మలిపెద్ది సుధీర్ రెడ్డి మాట్లాడుతూ...అభివృద్ధిని పక్కనపెట్టి, పాలు అమ్మిన, పూలు అమ్మిన అని చెప్పుకునే, కార్పొరేటర్ టికెట్లు అమ్ముకునే మంత్రి మల్లారెడ్డి ని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ... నాయకులంతా ఐక్యంగా ఉండి అవినీతి బిఆర్ఎస్ పాలనకు రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడగొట్టి చరమగీతం పాడాలని అన్నారు. మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి చేరికతో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందని, రానున్న ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డి అవినీతిని ప్రజల్లో ఎండగడుతూ మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ నాయకులు, కార్యకర్తలు అంతా ఒక్కటై కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి సమక్షంలో బోడుప్పల్ కాలనీ సంఘాల సమాఖ్య చైర్మన్ రాపోలు రాములు, జవహర్ నగర్ కార్పోరేటర్ కారింగుల నిహారిక గౌడ్, ఘట్కేసర్ మండల రైతు సమన్వయ కమిటీ చైర్మన్ కొనతం బాల్ రెడ్డి , జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ బైరీ ఈశ్వర్ ,బోడుప్పల్ మాజీ ఎంపీటీసీ తోటకూర చందర్ యాదవ్, బోడుప్పల్ కాలనీ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు చెంచల నర్సింగరావు, ఎన్ ఎఫ్ సీ నగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్ , బొక్క ప్రభాకర్ రెడ్డి ,కొండాపూర్ మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, బోడుప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొన్నం రవిగౌడ్, తోటకూర రవిందర్ యాదవ్, కొత్త గోపాల్ గౌడ్, రిటైర్డ్ ప్రదానోపాధ్యాయులు సుదీర్ రెడ్డి, ప్రతాప్ సింగారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళి, అవుషాపూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకర్, అవుషాపూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందుల కుమార్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి ,కొండాపూర్ బీఆర్ఎస్ నాయకులు ఓంప్రకాష్ రెడ్డి ,రమాకాంత్ తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఏ, బి బ్లాక్ అధ్యక్షుడు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, బోడుప్పల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, మండల్ మున్సిపల్ కార్పొరేషన్, మాజీ ప్రజాప్రతినిధులు, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్ సి సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కు ఎదురు లేదు.. బండారి కి తిరుగులేదు

✍ జయభేరి, ఉప్పల్ :

చిల్కనగర్ డివిజన్ లో మూడవ రోజు ప్రచారంలో భాగంగా అంబేద్కర్ నగర్, పోచమ్మ దేవాలయం నుండి ఇంద్రానగర్, సీతారామ కాలనీ, కళ్యాణ్ పురి ఏరియాల్లో బిఆర్ఎస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. డివిజన్ లో కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్దిదారులు, ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల తెలంగాణలో ప్రతీ కుటుంబం సంతోషంగా ఉందని, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి వల్ల 100 పడకల ఆసపత్రి మంజూరయ్యిందని, డివిజన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, లక్ష్మారెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత తమదేనని ఘంటాపథంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె రాజ్ కుమార్ గౌడ్, బన్నాల ప్రవీణ్, కోళ్ల రవి కుమార్ గౌడ్, ఇర్షాద్ ఖాన్, అంబటి జగదీష్, జల్లి మోహన్, పిట్టల నరేష్, కొంపల్లి రవి, పంఢ్ల కిషన్ గౌడ్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, గుడి మధుసూదన్, బింగి శ్రీనివాస్, ఫరూఖ్, సీనియర్ నాయకులు, విద్యార్థి, యువజన, కార్మిక, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## బీజేపి కి కోమటిరెడ్డి ప్రవీణ్ రెడ్డి రాజీనామా

✍ జయభేరి, ఘట్ కేసర్ :

ఘట్కేసర్ ఎం.పి.పి ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రధాన అనుచరడు కోమటిరెడ్డి ప్రవీణ్ రెడ్డి బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఘట్కేసర్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసి, బీజేపి పార్టీలో చేరిన తనకు... పార్టీ విధి విధానాలు, సముచిత ప్రాధాన్యం లేనందున పార్టీకి రాజీనామా చేస్తున్నానని అన్నారు. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ భవిష్యత్ కార్యాచరణను అతి త్వరలో తెలియపరుస్తాని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు



✍ జయభేరి, మేడిపల్లి :

టీపీసీసీ రేవంత్ రెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో మేడ్చల్ అభ్యర్థి జంగయ్య నేతృత్వంలో బుధవారం మెలిపెద్ది సుదీర్ రెడ్డి, మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. రబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ లో, రాష్ట్రంలో గెలిచి అధికారంలోకి వస్తుంది. పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్న నమ్మకంతో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మొగ్గు చూపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో యువకులు జిగజర్ల యాకాంత్, శారదా గౌడ్, గన్నోజు శ్యామ్ సుందర్ చారి, నూర్ హుస్సేన్ పఠాన్, సుధాకర్ రెడ్డి, కర్ణాకర్, యువ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ B Block అధ్యక్షులు మహేష్ గౌడ్, మేడ్చల్ లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు శ్రీలతా భద్రునాయక్, రంజిత్ రెడ్డి, భాస్కర్, కవిడే కుమార్, సోమయ్య, నందిత గౌడ్, శరత్ గౌడ్, పీర్జాదిగూడ కార్పొరేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ గడ్డ మీద గులాబీ జెండా



**బండారి లక్ష్మారెడ్డి.. ఈ పేరు ఉప్పల్ నియోజకవర్గం లో తెలియని వారు వుండరు. బిఎల్ఆర్ అంటే బ్రాండ్.. ఆపద వచ్చింది అంటే గుర్తుకు వచ్చే పేరు బిఎల్ఆర్.. ప్రజా సేవ చేయాలనే ఉద్దేశంతోనే 2014 వ సంవత్సరంలో బిఎల్ఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. కుల మత రాజకీయాలకతీతంగా మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సేవ చేయాలనే దృక్పథంతోని ట్రస్ట్ ముందుకు సాగుతుందని, ట్రస్ట్ యొక్క లక్ష్యం... విద్య, వైద్యం, క్రీడలు, పేద విద్యార్థుల పిల్లల చదువుల కొరకు ఫీజులు, నిరుద్యోగులకు ఉచిత కోచింగ్, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉండటమే ట్రస్ట్ యొక్క లక్ష్యం. నిత్యం ప్రజల్లో ఉంటూ.. సేవలతో ఆదుకుంటూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సేవ మార్గాన్ని ఎంచుకునేవారు కొద్దిమంది ఉంటారు.. వ్యాపారమో, ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని బాగా చూసుకోవాలని, ఆర్థికంగా ఉన్నతంగా ఎదగాలని అనుకునే వారే ఎక్కువ ప్రజాసేవకే అంకితమై పనిచేసేవారు అతి కొద్ది మంది మాత్రమే..**

**✍ జయభేరి, ఉప్పల్ :**

**బండారి లక్ష్మారెడ్డి** బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి ట్రస్టు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అనేక సేవలు అందిస్తూ ముందుకు సాగుతు, నిత్యం ప్రజల్లోనే ఉంటూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యం, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అనేకమంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుకొచ్చి అనేక కార్పొరేట్ ఆసుపత్రులలో వారికి వైద్యం అందేలా కావలసిన చర్యలను చేపడుతూ ప్రత్యేకంగా, మెరుగైన వైద్య సేవలు అందేలా చూస్తూ పరీక్షలు, వైద్యుల ఫీజులు, మందులకు అయిన ఖర్చులను ట్రస్ట్ ద్వారా ద్వారా చెల్లిస్తారు.

**అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ ల విగ్రహాల ఏర్పాటు...**

దళిత సంఘాల నేతలకు, వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతూ, ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ఇటీవల హెచ్ బి కాలనీలోని కైలాసగిరి చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ఏర్పాటు చేయాలని దళిత సంఘాల నేతలు నిర్ణయించారు. అందుకు సహకరించాలని బిఆర్ఎస్ నేత బండారి లక్ష్మారెడ్డిని కోరగా, విగ్రహాలను ఇప్పించడంతోపాటు, కావలసిన ఇతర సహాయ సహకారాలను ఆయన అందజేసి, విగ్రహాల ఆవిష్కరణోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, బండారి లక్ష్మారెడ్డి, పలువురు దళిత నేతలు ఘనంగా ఆవిష్కరించారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో... బహుజన నాయకుడు తెలంగాణలో పరాయి రాజుల పాలనపై దండెత్తాడు. జమీందారులు, భూస్వాములు చేసే దురాగతాలకు వ్యతిరేకంగా ఉద్యమించాడు... ఆయన స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాప్రా సర్కిల్ హెచ్ బీ కాలనీలో డివిజన్ పరిధిలోని గౌడ సంఘం నేతలు పాపన్న విగ్రహం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించి, బండారి లక్ష్మారెడ్డి ని కలవగా వెంటనే స్పందించి పాపన్న విగ్రహాన్ని తయారు చేయించి అందజేశారు. ఇటీవల హెచ్ బి కాలనీ ఫేజ్ 1లోని ఎన్టీఆర్ చౌరస్తాలో పాపన్న విగ్రహావిష్కరణను నిర్వహించారు.



**మహిళల కోలాటం బృందానికి అండగా**

హెచ్ బీ కాలనీలోని మహిళా కోలాటం బృందానికి 50 మంది సభ్యులు కలిగిన ప్రత్యేక స్థానం ఉంది. పండుగలు ఉత్సవాల సమయంలో రాష్ట్రంలోని నలుమూలలా తిరుగుతూ కోలాటం నిర్వహిస్తుంటారు. ఈ బృందానికి కోలాటం నిర్వహణ కోసం ఇటీవల బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆడియో ఎక్విప్ మెంట్ ను సమకూర్చారు.

**దళిత సంఘాలకు అండగా...**

నియోజకవర్గంలో బిఎల్ఆర్ ట్రస్టు చారిటబుల్ ద్వారా కులమతలకే కాదు రాజకీయాలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలకు సేవలందిస్తూ, అందరి మనోభావాలను గౌరవిస్తూ, అన్ని మతాల పండుగలు, ప్రత్యేక పర్వదినాలు, రకరకాల ఉత్సవాలకు కావలసిన సౌకర్యాలు, దుస్తులు, కానుకలను అందజేస్తూ ప్రత్యేకంగా నిలుస్తుంది.

**మహిళా సాదికారత కు బిఎల్ఆర్ పెద్ద పీట**

ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ కాలనీల కు చెందిన పేద మహిళలు తమ కాలపై తాము నిలబడేలా స్వయం సమృద్ధి సాధించేలా బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుంది. వారిని అన్ని రంగాల్లో నిపుణులు గా తీర్చిదిస్తుంది. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, సంచుల తయారీ, ఉపాధి కోర్సుల్లో బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ను ఇస్తూ ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పిస్తుంది.

**కుటీర పరిశ్రమలు పెట్టుకునేలా ప్రోత్సహిస్తూ..**

ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అనుపురం కమ్యూనిటీ హాల్ లో మహిళలకు పలు ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇస్తూ, ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో మహిళలకు బండారి లక్ష్మారెడ్డి పలు రకాల ప్రోత్సాహకాలు అందజేస్తారు.

**పేదింటి విద్య కుసుమాలకు బిఎల్ఆర్ ట్రస్ట్ బాసట**

నియోజకవర్గంలోని ఏ డివిజన్ పరిధిలోని విద్యార్థులపై కాకుండా దేశ విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అభ్యున్నతికి బిఎల్ఆర్ ట్రస్ట్ తోడ్పాటు అందిస్తుంది. పేద విద్యార్థులకు విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించడం, వసతి, ఫీజులు చెల్లించడం వంటి సమస్యలను తెలుసుకోవటం.. పేద విద్యార్థులకు ఫీజులు, నివాస సౌకర్యాలు కల్పిస్తూ, అవసరమైన సలహాలు సూచనలు ఇస్తూ ఆర్థికంగా తోడ్పాటున అందిస్తుంది. విద్యార్థులకు, క్రీడాకారులకు, నిరుద్యోగులకు, ఆపద లో ఉన్న పేద ప్రజలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, పేద ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక సహాయం, దివ్యాంగులకు అండగా నిలవడం, ప్రతి వేసవికాలంలో దాహార్తిని తీర్చే చలివేంద్రాల ను ఏర్పాటు చేయటం, కుల, మతాలకు అతీతంగా బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఆధ్యాత్మిక సేవలలో కూడా ముందుంటూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు సేవలందించే బాంధవుడు బండారి... సర్వమత సమానత్వం ఆయన అభిమతం.



**ఆ పన్నులను ఆదుకుంటూ**

హెచ్ బీ కాలనీ డివిజన్ ఇందిరా నగర్ కు చెందిన బాలకృష్ణ, లావణ్య నిరుపేద రజక కుటుంబం వృత్తిని నమ్ముకున్న వీరికి ఇస్త్రీ దుకాణం పెట్టుకునేందుకు బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం అందించి, వారి కాళ్లపై వారు నిలబడే తోడ్పాటు అందించారు. మంగాపురంలోని ఆరె కటిక సామాజిక వర్గానికి చెందిన మోహన్ తెలంగాణ ఉద్యమకారుడు. తన ఉపాధి కోసం మాంసం దుకాణం ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషిస్తున్నారు. అతని దుకాణానికి ఉపయోగపడే కొత్త శీతల యంత్రాన్ని (ఫ్రిజ్)ను ఏర్పాటు చేసి అందజేశారు. నవోదయ నగర్ కు చెందిన గంధం సత్యనారాయణ, స్వర్ణలత దంపతులది నిరుపేద కుటుంబం వారి కూతురు సంగీత వివాహం నిశ్చయమై, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారి కుమార్తె వివాహానికి బిఎల్ఆర్ ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు. నవోదయ నగర్ కాలనీకే చెందిన మరో పేద కుటుంబం భూపతి నరసింహులు, లక్ష్మీ దంపతుల కుమార్తె రేణుక వివాహానికి కూడా తోడ్పాటును అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ ల పరిధిలో అనుకోకుండా ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన ఎంతోమంది పేద కుటుంబాలకు మానవత్వంతో దహన సంస్కారాలకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారికి అండగా నిలుస్తాడు. ఇవన్నీ చూసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రకటించారు. పాదయాత్ర తో దూసుకు పోతున్న BLR ని ప్రజలు ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు బ్రమ్మరథం పడుతున్నారు.



**- ఆలేటి రమేశ్**

**పీఏ టూ బండారి లక్ష్మారెడ్డి**

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

## జోరుగా సాగుతున్న ప్రచార పర్వం.. బీఆర్ఎస్ కు ప్రజల బ్రహ్మరథం

**✍ జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగుడ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగుడ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానంటు ప్రజల్లోకి వెళ్తున్న ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ హబ్సిగుడా డివిజన్ లో గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కోరారు. బస్తీ మహిళలు అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి కుంకుమతో విజయ తిలకం దిద్ది హారతిలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు, వృద్ధులకు, మహిళలకు, యువతి, యువకులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ పథకంలో భాగంగా విడతల వారీగా డివిజన్ కు సుమారుగా 2717 ఇళ్ల పంపిణీ లబ్ధిదారులకు ఇప్పటికే అందాయని గుర్తు చేశారు. బస్తీ దావాఖనలో ఉచిత మందులు, అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం, పాఠశాలలోని విద్యార్థులకు అల్పాహారం, ఆసరా పించన్ ఇలా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ఉన్నాయని, అభివృద్ధి, సంక్షేమ పథకాలే మా అస్త్రాలుగా ముందుకు వెళ్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, న్యూట్రిషన్ కిట్ లాంటి పథకాలు అందుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని అన్నారు. డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు బృందాలుగా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటిలోని వారినందరిని పలుకరిస్తూ బీఆర్ఎస్ కరపత్రాలను పంచుతూ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.












## కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్

**✍ జయభేరి, ఉప్పల్ :**

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న బిఎల్ఆర్. ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుధవారం ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి రావుల శ్రీధర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



## గాయపడిన నాయకునికి బిఎల్ఆర్ ఆర్థిక సహాయం

**✍ జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కాలనికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మోహన్ ఇటీవల కారు ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి రూ 20,000/ (ఇరవై వేల రూపాయల) ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కటార్ల భాస్కర్, కుంటి కృష్ణ, బైరపక ప్రవీణ్, బాసిత్, ఉస్మాన్, శీలం ప్రవీణ్, శేఖర్, శ్రీకాంత్, రమేష్ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.



**బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ గాంధీ బొమ్మ దగ్గర అమ్మవారిని దర్శించుకొని ప్రతేక్య పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో నెర్ధం భాస్కర్ గౌడ్, ప్రవీణ్, ఎక్కటి పద్మ రెడ్డి, అరటికాయల భాస్కర్, పిల్లి నాగరాజు, బన్నాల ప్రవీణ్, అన్య బాలకృష్ణ, పల్లె రాజ్ కుమార్ గౌడ్, రాజు, బజారు వేణు గౌడ్, నర్సిమ్మ తదితరులు పాల్గొన్నారు.**

**✍ జయభేరి, ఉప్పల్**



## కాంగ్రెస్ పార్టీలో చేరిన శారద గౌడ్

**✍ జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుముల రేవంత్ రెడ్డి మేడ్చల్ నియోజవర్గంలోని ప్రతాప్ సింగారం వచ్చిన సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మహిళా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీలత బద్రూ నాయక్ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు ఏనుగుల రేవంత్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర జంగయ్య యాదవ్ సమక్షంలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రముఖ మహిళా ఉద్యమ నాయకురాలు, సామాజిక వేత్త శ్రీమతి శారద గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఫీర్జాదీగూడా మున్సిపల్ కార్పొరేషన్ లోని 2 రెండవ డివిజన్ నుండి పిర్జాదిగూడ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్ కి మద్దతుగా, తెలంగాణ రాష్ట్రంలో, మేడ్చల్ నియోజకవర్గం లో, ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరానని శ్రీమతి శారద గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని కాంగ్రెస్ కమిటీ ఆమెకు పార్టీలోకి ఆహ్వానించి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, పవన్ కుమార్ గౌడ్, రంజిత్ రెడ్డి, సీనియర్ నాయకులు వేముల నాదం గౌడ్, జలంధర్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీమతి నందిత గౌడ్, మహమ్మద్ మజర్, ఫంగరాజు, రాష్ట్ర యువజన నాయకులు మోహన్ కుమార్, బోడిగె ఉదయ్ కుమార్ గౌడ్, ఎర్ర ఐలేష్ యాదవ్, రమేష్, కవిడ కుమార్, బర్రె నాగరాజు, ఉప్పరి ఉదయ్, శ్రీకాంత్ పటేల్, సందీప్, కమిటీ నాయకులు పాల్గొన్నారు.

జయభేరి
సినిమా





# నేను చాలా సెన్సిటివ్

'విజయం ఒక్కసారిగా రాదు. వచ్చినా స్థిరంగా ఉండదు. శ్రమించి సాధించే విజయం చిరస్థాయిగా ఉంటుంది. దానికోసం శ్రమించాలి. సాహసాలు చేయాలి. అప్పుడుగానీ అసలైన విజయం రాదు' అని నాన్న చెబుతుండేవారు. నేను చేసిన సినిమాలు సరిగ్గా ఆడనప్పుడు నాన్న చెప్పిన మాటలు గుర్తొస్తుంటాయి' అన్నారు మహేశ్‌బాబు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి మహేశ్, నమ్రతా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ ఆసక్తికరమైన విషయాలు మాట్లాడారు. 'నేను చాలా సెన్సిటీవ్. సినిమాలు ఆడకపోతే నిరుత్సాహానికి లోనవుతుంటా. అంచనాలు తల్లకిందులైతే కొన్నాళ్లపాటు ఆ ప్రభావం నాపై ఉండిపోతుంది. అందుకే ఆ సమయంలో ఫ్యామిలీతో ఎక్కువ సమయం గడుపుతాను. ఈ విషయంలో నాన్న పూర్తిగా డిఫరెంట్. ఆయన జయాపజయాల గురించి ఆలోచించరు. చేసుకుంటూవెళ్లిపోవడమే. ఈ క్రమంలోనే అద్భుతాలు సృష్టించబడ్డాయి' అంటూ చెప్పుకొచ్చారు మహేశ్.


# 'తెలుసు కదా' ఘనంగా ప్రారంభం

సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఇటీవలే స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ హీరోగా తమ ప్రొడక్షన్ నంబర్ 30ని అనౌన్స్ చేసింది. 'తెలుసు కదా' అనే టైటిల్‌తో, సోల్‌ఫుల్ లవ్ స్టోరీగా రూపొందనున్న ఈ చిత్రంతో ప్రముఖ స్టైలిస్ట్, కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. గ్రాండ్ టైటిల్ గ్లింప్స్‌తోఅందరినీ ఆకట్టుకున్నారు. ఈ గ్లింప్స్ ప్రస్తుతం యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో ఉంది. హైదరాబాద్‌లో కోర్ టీమ్, పలువురు అతిథుల సమక్షంలో ఈ చిత్రం గ్రాండ్‌గా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నేచురల్ స్టార్ నాని ముహూర్తం షాట్‌కి క్లాప్ ఇవ్వగా, హీరోలు నితిన్, ఆది పినిశెట్టి స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందజేశారు. దర్శకుడు బాబీ కెమెరా స్విచాన్ చేయగా, తొలి షాట్‌కు హరీష్ శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ఆది, నందిని రెడ్డి, కోన వెంకట్, వక్కంతం వంశీ, బొమ్మరిల్లు భాస్కర్, మల్లిక్ రామ్, సితార నాగ వంశీ, నిర్మాత విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.భారీ బడ్జెట్ తో టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.స్టార్ కంపోజర్ థమన్ ఎస్ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ డీవోపీ యువరాజ్ జె ఛాయాగ్రహణం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ అందిస్తున్నారు. అవినాష్‌కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి అర్చనరావు కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తున్నారు. మరికొద్ది వారాల్లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. తారాగణం: సిద్దు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి.



# రౌడీల బెండుతీసే ఫ్యామిలీస్టార్

'లైన్లో నిలబడి ఉల్లిపాయలు తేవడాలు, టైమ్‌కి లేచి పిల్లల్ని రెడీ చేసి స్కూల్‌కి పంపించడాలు అనుకున్నావా మగతనం అంటే'.. అన్నాడు విలన్ ఎగతాళిగా.. 'భలే మాట్లాడతారన్నా మీరంతా.. ఉల్లిపాయలు కొంటే ఆడు మనిషికాదా.. పిల్లల్ని రెడీ చేస్తే ఆడు మగాడు కాదా.. ఐరెన్ వంచాలా ఏంటి? అని కూల్‌గా.. ఆ పక్కనే ఉన్న విలన్ మనిషి తలని ఫ..ట్ మని పగలగొట్టేశాడు. అందరూ షాక్.. 'సారీ బాబాయ్.. కంగారులో కొబ్బరికాయ తేవడం మర్చిపోయా.. తలకాయ కొట్టేశా..' అందరూ అర్థం కానట్టు చూస్తున్నారు. టీజర్ ఎండ్.. బావున్నాయి కదూ డైలాగులు. ఇవి మన విజయ్ దేవరకొండ హీరోగా పరశురామ్ తెరకెక్కిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' సినిమా టీజర్‌లోనివి. ఈ డైలాగుల్ని బట్టి హీరో కేరక్టరైజేషన్ చెప్పేయొచ్చు. దానికి తగ్గట్టుగా 'ఫ్యామిలీ స్టార్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు మేకర్స్. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది ఈ సంస్థ నుంచి వస్తున్న 54వ సినిమా. బుధవారం ఈ చిత్రం టైటిల్ టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇంట్లో పనులు చేసే ఫ్యామిలీమ్యాన్‌లా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌లా ఇందులో దేవరకొండ విజయ్ కనిపిస్తాడని దర్శకుడు పరశురామ్ చెప్పాడు. మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తున్న ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి విడుదల కానుంది.



# మంగళవారం

## అక్టోబర్ 21న ట్రైలర్

'ఆర్ఎక్స్ 100', 'మహాసముద్రం' చిత్రాల తర్వాత అజయ్ భూపతి దర్శకత్వంలో వస్తున్న సినిమా 'మంగళవారం'. పాయల్ రాజ్‌పుత్, 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. ఈ వీకెండ్ సినిమా ట్రైలర్ విడుదల కానుంది. అక్టోబర్ 21న 'మంగళవారం' సినిమా ట్రైలర్ విడుదల చేయనున్నట్లు ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ .ఎం తెలిపారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో నవంబర్ 17న సినిమా విడుదల కానున్న విషయం ప్రేక్షకులకు తెలిసిందే. ఆల్రెడీ విడుదల చేసిన రెండు పాటలు, టీజర్ ప్రేక్షకులలో మంగళవారం సినిమాపై ఆసక్తి పెంచాయని ట్రైలర్ విడుదల తర్వాత అంచనాలు మరింత పెరుగుతాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేశారు.

దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ ''ఇదొక డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్. టీజర్ విడుదల తర్వాత చాలామంది బావుందంటూ మెసేజ్ చేశారు. రెండు పాటలు వేటికవే వైవిధ్యంగా ఉన్నాయని చెప్పారు. కథపై ఆసక్తి పెరిగిందన్నారు. ట్రైలర్ విడుదల తర్వాత ప్రేక్షకులకు కథ గురించి ఇంకొంత తెలుస్తుంది. ఇప్పటివరకు ఇండియన్ స్క్రీన్ మీద రానటువంటి ప్రయత్నం చేస్తున్నాం. తప్పకుండా అందరికీ నచ్చే చిత్రమిది'' అని చెప్పారు.

'మంగళవారం' చిత్రానికి అజయ్ భూపతి 'A' క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ. ఎంతో కలిసి చిత్రాన్ని నిర్మిస్తోంది. పాయల్ రాజ్‌పుత్, అజ్మల్ అమీర్, శ్రీ తేజ్, చైతన్య కృష్ణ, అజయ్ ఘోష్, లక్ష్మణ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : దాశరథి శివేంద్ర, మ్యూజిక్ : 'కాంతార' ఫేమ్ బి. అజనీష్ లోక్‌నాథ్, ఎడిటర్ : మాధవ్ కుమార్ గుళ్ళపల్లి, మాటలు : తాజుద్దీన్ సయ్యద్, రాఘవ్, ఆర్ట్ డైరెక్టర్ : మోహన్ తాళ్లూరి, ప్రొడక్షన్ డిజైనర్ : రఘు కులకర్ణి, ఫైట్ మాస్టర్స్ : రియల్ సతీష్, పృథ్వీ, సౌండ్ డిజైనర్ & ఆడియోగ్రఫీ : 'నేషనల్ అవార్డ్ విన్నర్' రాజా కృష్ణన్, కొరియోగ్రఫీ : భాను, కాస్ట్యూమ్ డిజైనర్ : ముదాసర్ మొహ్మద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సాయికుమార్ యాదవిల్లి, నిర్మాతలు : స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్‌వర్మ .ఎం, కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం: అజయ్ భూపతి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com